


# మిగిలిందేమిటి!

గతుకులు పడిన భూదేవి మొహం మీద మొలిచిన కణితిలా ఉంది గుడిసె. అందులో పేరుకొన్న చెడు రక్తంలా ఆ గుడిసెలో గూడుకట్టుకున్న దిగులు.

పక్కనే సంఘం హృదయంలోంచి లేచిపోయి ఘనీభవించిన మంచితనంలా ఉంది సింగరాజు గుట్ట. కాలే కడుపు మీద కలిమి కలవాడు విసిరేసిన బండలా ఉంది గుట్ట మీద ఒకే పెనురాతి గుండు. కుళ్ళు మనసులో పాపం వేళ్ళు తన్నినట్టు గుట్ట పక్కను మురికి గుంటలో పెరిగి ఉన్న పెనుజువ్వి. దాని కొమ్మల్లో చెదిరిన గూటిలో కాకిపిల్లల గోల, రెమ్మల్లో పండుటాకుల టప

ఒడలు, కింద దిబ్బల్లో బురద బుద
బురలు, మురికి పేటల్లో కప్పల బెకబెకలు.

దిగులు గుడిసెలో బంగారమ్మ భయంతో ఒదుక్కొంది.

ఆమె గుండెలో వంకరలు తిరిగిన భయాలు. ఆమె రొమ్ముల్లో గుచ్చుకొన్న ముళ్ళు. ఆమె నరనరాల్లో జుగుప్స.

"ఓరేయ్ వరాలూ! పత్తి ఇవ్వరం పెట్టాం. మళ్ళీ ఆడివే పత్తి తొట్టు" అంటూ ఆ ముసలివాడి పాత [illegible] కొండమీద ధృడంగా ఉంచింది బంగారమ్మ.

మరుక్షణం మరల చేతిలోకి లాక్కొని గుండెల్లో గుచ్చుకొంది.

తన కొడుకు! ఎవ రెత్తుకు పోతారో, ఏమో? పాంచయ్య మంత్రికి కూడా దొరక కూడదు వాడు. తను దొరకన్వదు. 'పాంచాలి యముడితో పోట్లాడ్డా మొగుడికోసం? మొగుడికోసమే అట్లా అయితే, ఇది తన కడుపు. తన మొగుడి గుండెల్లోంచి జారి తన గుండెల్లో పెరి ఎముకల్లో ఒదిగి ఎముకల్లో ఎదిగి ఎర్రబారినోడు. ఈడికోసం తనేమైనా చేస్తా!'

బంగారమ్మ కళ్ళు గుడ్లు వచ్చాయి. బొటబొటా నీళ్ళు పిల్లాడి మీద పడ్డాయి. ఆకాశంలో గండి పడింది. టపటప చినుకులు గుడిసె మీద పడ్డాయి.

అరిచి పడిం దామె. ఈ రాత్రి అమావాస్య తోడు వాడు మొద్దు పోయింది. 'నేను కూడా తోడై ఉన్నట్టు కాదు కానా?'

ప్రాణాలు ఉక్కిరిబిక్కిరవుతున్నట్టు పెనుగాలి "హో" అంటూ గాలి. గుడిసె రాటాకులిట్టాన్ని, ఓగాలి దేవుడి వేలి గాలివాటాల్లా ఎగిరిపోతున్నాయి.

అనుభవం పత్తి అరిపోవడానికి సిద్ధమవుతున్నట్టుంది.

మారుతింట బూరిన తీర కుక్క అరున్నొక్క రాగం పాడుతూ్ంది.

ప్రమిదలో దీపం కొడి దులిపి మాపేవత్తి ఎగదోస్తున్న బంగారమ్మ మొహం మీద ఆ కాంతులు పడుతున్నాయి. చెంపల మీద చారికలు కట్టిపోతున్న కన్నీళ్ళలో ఆ గుడ్డి వెలుగులు జారిపోతున్నాయి.

కుక్కిమంచం మీద పసివాడు కాళ్ళు, చేతులు ముడుచుకుని ముద్దలా పడి ఉన్నాడు. వాడి మొహం లోకి తేరిగా చూస్తూ, 'నా పాణం ఎవ్వగ్గి పోర్దా!' అని తపాతపాలాడుతూంది బంగారమ్మ. "నే నేం కానుని పోను, తప్పక్కడి పిల్లావ్, వాగుమయ్యా!"



ఆకలి    ఫొటో—ఎమ్. మల్లారెడ్డి (మైసూరు)

తన మాపునే నమ్ముకుంది తను. గూడెంలో ఎంద రెన్నిఅంటరాలు చెప్పినా మని ఊరించినా, అతన్నే పెనవేసుకుంటూ అంటిపెట్టుకుంది. అతనే తన చేతికి చేసి వెళ్ళిపోయాడు. అతనితోనే పోయాయి తన ప్రాణాలు. మిగిలిన కట్టెను ఎలాగో పెరిపాడు ఈ పిల్లవాడు. మామ గుర్తుకి మన్ను గడిగించలేక ఇంత మడిగుండాన్ని ఒంటరిగా ఈడబూసింది తను.

'ఈడిలోనే నా గుబుళ్ళన్నీ పెంచుకున్నాను. ఈడి మట్టూ ఎన్నో ఆశల మేడల్లు కట్టుకున్నా. ఇప్పు డేటి? ఈడూ తన అయ్యలాగే నన్ను ఒంటరి సేత్తాడా!'

పెనువం ఆకాశం ఎక్కడో చిల్లపడి, ఇంకెక్కడో పిడుగు పడింది. గుడిసె కన్నాల్లోంచి తొంగిమాస్తూంది ఒక్కో మెరుపు. గుడిసెలో నేలంతా చెమ్మ అవుతూంది.

'మాకాలు అనుమర్ల పోమన్న దగ్గరి కెళ్ళి ఇంకా రాలేదే. ఆడూ దొరక లేదా? నే నేమిస్తాను ఆ దాస్తే ఉంత రాతిరేళ?'

మూరు కింద గజ్జి కుక్క చలికి కాలోలు మరీ పెద్దగా ఏడుస్తూంది. దాన్ని కసిరి తరిమిం దామె. కుక్కనైతే తరిమింది కాని, గుండె పగుళ్ళను మాన్పే దెలా?

మాకాలు వెంట పోమన్న వచ్చాడు. ప్రాణం లేచివచ్చినట్టుంది. 'ఏ ఆశ మాసిందో మాకాలు ఇంత ముసుల్లో వచ్చాడు, పాపం' అనుకుంది.

పిల్లవాడి చెయ్యి అందుకొని నాడి మాశాడు పోమన్న.

"అన్నాళ్ళయిం దన్నా! అంతుచిక్కని రోగం. ఏ పిటకా మందూ పన్జెయ్యలా. దేవుళ్ళా వచ్చావు. నా పిట్టని బతికించు." కాళ్ళు పట్టుకొని మొక్కింది బంగారమ్మ.

"ఏటది, బంగారూ! మ న్నింత చెప్పాలేంటి. నా సేతులో ఉండేదేదో సేత్తా. ఆ మీద దేవుడే దిక్కు" అన్నాడు పోమన్న. పైకి ఓదార్పుగా అన్నా, మన మలో 'ఈ పిల్లోడు బతకటం పొద్దుమా!' అని సందేహంగా ఉంది.

"రెణ్ణాళ్ళయింది కన్నెత్తి మాసి ... ముక్కపాలైనా గుక్కెక్కడం లేదు. ఎట్టా పాలిపోయుండడో మాడు. ఇంకెట్టా బతుకుతాడు చెప్పు? నువ్వే మాకు గతి, పోమన్నా!" గుండెలు బాదు కొంటూంది బంగారమ్మ.

"మాడు, బంగారూ! నువ్వు కొంత గుండె నిబ్బరం చేసుకోవాలి. రోగం కాస్త పెద్దదిలాగుంది. పేదరోళ్ళ పిల్లల్లో పేము రోగా లెక్కించిపోవారు. అక్కణ్ణిమా ఊరు ఊరంత పెద్ద వైద్యగాళ్ళుంటయ్యి. పిల్లాడి కట్టాటి ఏ రోగం వచ్చినాది. పేమ వైద్యం సేయించితే తప్ప లాభం లేదు."

"పోమన్నా!" మాకాలు అతని మాట కి అడ్డు వచ్చింది. "ఏంటి నువ్వు

**ఎస్. ఎల్.**
**నరసింహారావు**

చెప్తున్నది! ఆల్లూ గారా చెప్తాం అన్. మ న్నెప్పు పెద్ద రోగాలు చెయ్యంతో మ్మంతా? పిట్టా నను చెయ్యనా?"

"బాంబోయి, మాకాలా!" పెరిపి పిలిచా బుసి.

"మన గూడెం మట్టూ రెండామడల ఒక్క అడివి. ఇప్పుడు పేము వైద్యం ఎట్టా కొస్తుంది చెప్పు? అసలు మనో ళ్ళెప్పుడన్నా అట్టాటి చెయిస్తారా?"

పోమన్న పెళ్ళి లేస్తూ, "ఏం పేసేది, బంగారూ! పోనీ, ఆ మిద్దెంటోళ్ళ మట్టుకోసి పోవావా? ఏమన్నా సేంపు ధర్మో!" అంటూ వెళ్ళిపోయాడు.

అదిరిపోయి తల ఎత్తి మాసింది బంగారమ్మ. ఓ మడిగుండం కోటి పాలుకలతో నిప్పులు కక్కుతూ మట్టూ ముంచు కొస్తున్నట్టుంది. 'మిద్దెంటోడు ... మిద్దెంటోడు ...' కసిగా ఆమె గుండె మూలిగింది.

పోమన్నతోటి పిలిలో కెళ్ళిన మాకాలు తిరిగొచ్చింది. ఆమె దగ్గరికి పరుగెత్తింది బంగారమ్మ. ఆడి పాడిగా ఉన్న ఆమె భుజాలు పట్టుకుని ఊపుతూ, "మాకాలా, పోమన్న ఏం చెప్పాడే?" అంది ఆత్రంగా.

"రోగం కాస్త ముదిరిందట."

వణికిపోయింది బంగారమ్మ. భుజాలు వదిలి ఆమె వీపు మట్టూ చేతులు పోనిచ్చి కావలించుకొని ఏడుస్తూంది.

"అయ్యో! నా బిడ్డే!" అంటూ అరుస్తూంది.

"ఒసేయ్, బంగారూ! ఊరుకోవే కష్టాలు మనుషులకే గందా వొచ్చేది!" ఓదార్చింది మాకాలు.

బంగారమ్మ గుండెలో రగులు కొంటున్న మంటల్ని చేతులతో అదుము కొంటున్నట్టుంది. తలంతా చింపిరి బట్ట. కళ్ళమీద పడుతున్న వెంట్రుకలు. చినుగుల బట్టల్లో ఒళ్ళు దాచుకో లేకుంది. కొడుకు వైపే కళ్ళార్పకుండా చూస్తూ కూర్చుంది. మాకాలు పక్కనే నిలుచుంది. పిల్లవాడి మెడ నరం వాచి, గొంతు ఎవరో నులిమేసినట్టు పక్కకి వాలిపోయింది. ఊపిరి లాక్కుపోతూంది. గుక్కలో నీళ్ళు తాగడం లేదు.

మాకాలు జాగ్రత్తగా చూసింది. "బంగారూ! ఇదేటో మెడవాతం అవు తుందే! అందుకే దొరం ఇన్నాళ్ళిడిచి పెట్నా! దీన్ని ఈరేశం దొర ఒక్కడే నయం సేత్తాడు. ఆడు చెయ్యొత్తే ఇది పటాలలో అణ్గిపోద్ది!" తొందర పెట్టింది మాకాలు.

బంగారమ్మ దెయ్యాం పట్టిన దానిలా మిడుకుతాడింది. "హాం! ఈరేశం దొర.

ఆడి సెయ్యి పడ్తేగాని నా బిడ్డకి పుణ్ణెం రాదు." కసిగా నసిగింది.

"ఆ దెబ్బాటి ఎదన్నైతే నేంటి మనకి? మన పిల్లోడు బతికితే సాలు." మూకాలు బుజ్జగింపుగా అంది.

"మూకాలూ! ఆడి మాట వదిలే సెయ్యి, ఇంకో దారి ఎతకవే."

"కాదే, ఈ రోగం అందరికీ రాదు. వొత్తే అట్టా ఇట్టా పోదు. పాణం బలి తీసుకొని కాని పోదు. ఈరేశం ఎట్ట పట్టాడో సిటకా పట్టాడు. మన గూడెంకే కాదు. సుట్టుపట్టు రెండా మళ్ళ మేరకీ దొరయి కూకుండాడు. పిల్లాణ్ణి ఆడి కాడికి తీసికెళ్దాం పదవే."

"ఊరుకో, మూకాలూ. ఆడి మొగ పాన్ని మాణ్ణు. ఆడి ఊసెత్తవాకు."

"మరి పిల్లాణ్ణి నక్కలకి పారేత్త వచ్చు?"

"మూకాలూ! పుణ్ణెం ఉంటుంది— అట్టాటి మాట అనకే! నా బిడ్డ నాకు కావాలి. నా బిడ్డ నాకు కావాలి." పిల్లాడి ఎదమీద సెయ్యేసి ఏడ్చింది బంగారమ్మ. వాడి ఒళ్ళంతా నీలంగా మారుతూంది. గొంతులోంచి ఏదో బుసలాటి శబ్దం.

"ఒసే, బంగారూ! ముందు లెగవే. తర్వాత మన్వేం సేసీ లాబం లేదు. ఈ రోగానికి మందు ముందే పడాలి. నాతం ఓలటద్దాక నాలుగు గడియలన్నా బతక నివ్వడు. ముందీణ్ణి ఆ ఈరేశం దొర కాడికి ఎత్తుకెళ్దాం."


"ఆ మాట సెప్పకే. ఆడి మొగం మాణ్ణనీ, ఆడి సేతి నీళ్ళు ముట్టనీ నీ అన్న మీన వొట్టేసుకుండా. ఇంకేటన్నా దారి సూడవే."

మూకాలు తీవ్రంగా ఆలోచించింది. బంగారమ్మ మాటలు అర్థం కావడం లేదు. ఓ పంక కన్న బిడ్డ చావు బతుకుల నడుమ వేలాడుతూంటే ఆమె ఏవో బిగుమానాలు పెట్టుకోవడం సబబుగా కనిపించలేదు.

బంగారమ్మ గబగబా లేచింది. వాకిట్లోకి వెళ్ళింది. గుడిసె వెనక్కి మళ్ళింది. వాన సన్నగా తుంపరగా పడుతూంది. కటిక చీకట్లోకి గుడిసె కిటికీ లోంచి మసక వెలుతురు వస్తూంది. సింగరాజు గుట్ట కాటుక ముద్దలా భయం కలిగిస్తూంది.

బంగారమ్మ ఆగి ఆ తడి నేల మీద సాగిల పడింది. అక్కడే ఉంది పెద్ద పాము పుట్ట. గూడెంలోని గిరిజనుల కది దేవాలయం. అక్కడ ప్రత్యక్షంగా నాగ రాజు నిత్యం ఉన్నాడని వాళ్ళ నమ్మకం.

"నాగుమయ్యా, నా సామీ! నన్నేలి నోడా, నా పాలి దేవరా! నా బిడ్డని నాకిచ్చి కాపాడవయ్యా! నీకు ఏ పిమ్మన్నా ఇత్తాను.



గీత చిత్రం—ఎ. శేఖర్ (చింతగట్టు)

నా పేణం ఇమ్మన్నా ఇత్తాను. ఈ ఒక్క వరం ఇవ్వు, దేవరా." ప్రాధేయపడిం దామె.

పుట్ట నిద్రపోతూంది. వెనక గుట్ట రాళ్ళ సందున గుడ్లగూబ గుర్రు మంటూంది. ఆమె గుండె చీలిపోతూంది.

మూకాలు వచ్చి ఆమెను పొదివి పట్టుకొని ఇంట్లోకి తీసుకెళ్ళింది.

కళ్ళు తిరుగుతున్నాయి బంగారమ్మకు. ఆలోచనలు మళ్ళు తిరుగుతున్నాయి.

• • •

"ఎన్నాట్లో ఎట్టాగుంది పిల్లా?" గుసగుసలుపోయాడు సీరిపిగాడు చెవుల్లో.

పిల్ల పులకించిపోయింది. పులకల్లో ఒళ్ళంతా పువ్వులు పూచింది. పువ్వుల్లో కోరికలు విచ్చుకున్నాయి. కోరికల్లో తేనె వరద పారింది. ఆ వరదల్లో ఓ పూల నావ ఉయ్యాల లూగింది.

"కార్తీక పున్నమికి సెయ్యి పట్టా, పిల్లా! సెందురు దున్నాడు మాడు సాచ్చికం. సేసుకుంటా పెళ్ళి నెల దాట కుండా!" సీరిపయ్య కలల పల్లకి కళ్ళ ముందుంచాడు. పిల్ల సిగ్గుతో మొగ్గ యింది.

"ఎంత నొల్లుతావు, మావా! ఎంత నక్కని సుక్కని సెట్ట పట్టుతావ్, సెప్పయ్యా?" అం దామె.

"సెప్పనా, పెళ్ళి సెయ్యనా." బలిష్ఠ మయిన అతని బాహువుల్లో పిచ్చుకలా ఒదిగిపోయింది పిల్ల.

చందమామ చల్లగా మబ్బుల్లోకి జారుకున్నాడు. పిల్ల లేచి కుచ్చిళ్ళు సర్దుకుని ప్రియుడి కేసి చెయ్యి ఊపి తోట వదిలి ఇంటిదారి పట్టింది.

"ఏటి పిల్లా, ఏటా నవ్వు? కానా సోగ్గా ఉండావులే!"

డొంకలో నడుస్తున్న ఆమె కాళ్ళ కింద జారి నుబుళ్ళు జారి లేక గుచ్చు కున్నాయి. కలలు కంటున్న కళ్ళు కర్కశంగా మిగిలినాయి. సెదిని కదల్చకుండా పక్క కొదిగి ముందుకు పోబోయింది.

ఎర్రచంచ, చేతికి కంకణాలు, కాళ్ళకి వెండి కడియాలు — ఆ వ్యక్తి ఎదురు నిలిచాడు.

"దొర నాదిని దొంగలా ఎత్తాకే, పిల్లా!" ఒక్క ఒడుపుతో ఆమెని చుట్టేసు కున్నా డతను.

పదారేళ్ళ నరుసం కలవరపడింది. అలవాటుపడ్డ కాముం కాటు వేయ బోయింది.

"ఎవళ్ళాడ! ఏటీ సిగ్గు లేకుండా ... డొంకలో ఎదవ పనేటి?" దూరంగా ఎవరిదో గొంతు.

కౌగిలి పట్టు సడలింది. పాణం, తన సిడ మూటుకొని తగువడ్డట్టు నాటికొటి పరుగు.

ఆమె పటపటా పళ్ళు కొరికింది. పెదాలు కందాయి. ఇంటి కెళ్ళి చాటుగా ఎంతోసేపు ఏడ్చింది.

• • •

బంగారమ్మ పటపటా పళ్ళు కొరికింది. పెదాలు చిట్లాయి 'అట్టాటి ఈరేశం కాడి కెళ్ళి కాళ్ళట్టుకోవాలా?' కొడుకుమీద చేతులేసి వాడి పక్కలకి తలాన్చి ఏడ్చిం దామె.

"నీకోసమైనా సరే ఆడి కాడికి ఎళ్ళొద్దురా?" బావురుమంది.

ఈరేశం దొర దగ్గరికి వెళితే ఏ మవుతుందో ఆమెకు తెలుసు. వాడు ఏ రోజూ తన భావం దాచలేదు. పదేళ్ళ పసిదిగా ఉన్నప్పుడే వాడు బుగ్గలు కందేలా కొరికి, "నీ కూతురు మా రాణి అవుతందిరా, ఈ పరగణాకి రంభ అవుతుందిరా" అని తన అయ్యతో అంటుంటే భగ్గుమన్న బుగ్గలు రుద్దుకుంటూ బుగ్గిచూపులు చూసింది తను. ఇల్లొదిలి వీథిలో కెళితే

ఈరేశం చూపులు వెంటపడేవి. బాణం గురి తప్పించుకొనే లేడిపిల్లలా మసిలింది తను.

సీరిపయ్యతో లగ్గం అయ్యాక కాని ఆమెకు కాస్త ధైర్యం చిక్కలేదు.

మూకాలు బంగారమ్మ బుజాలు పట్టుకొని కుదిపింది. "ఒసేయ్ బంగారూ! నువ్విట్టా చేతులు కట్టుకొని కూకుంటే ఎవ్వారం సెయిదాటిపోద్ది. ఏదోటి సెయ్యాలే" అని లేచింది మూకాలు. "నువ్వు ఎరికతో ఉండు. నే నెళ్ళి ఆణ్ణి సూసొస్తా" అంటూ వెళ్ళింది.

ఆమె వెళ్ళిన వైపే వెర్రిగా చూస్తూ నిలుచుంది గుడిసె వాకిట్లో బంగారమ్మ.

"ఊఁ ..." ఉన్నట్టుండి మూలి గాడు పిల్లవాడు. వాడి దగ్గరికి పరుగెత్తిం దామె.


కొయ్యలా పడి ఉన్నాడు వాడు. అర చేతిని తన చేతిలోకి తీసుకొంది. వాడి చిట్టి వేళ్ళు ఆమె వేళ్ళని గట్టిగా పట్టుకొన్నాయి. వాడి మూసుకున్న కళ్ళలో దాగిన చూపులు రెప్పలు చీల్చు కుని తనని చూస్తున్నట్టు, వాడి చిదని పెదవుల్లోంచి దూసుకొని 'అమ్మా' అని పిలుపు వస్తున్నట్టు తోచిం దామెకి.

"సిట్టీ! నీకోసం ఏం సెయ్యమురా! నీతోపాటు మసంగా సచ్చిపోతారా!" వాపోయిం దామె. "నే సచ్చినా నష్టం లేదు. నీ వైట్టా రచ్చించుకుండేదిరా?"

పిల్లవాడి వేళ్ళున్నట్టుండి ఆమె వేళ్ళను వదిలేశాయి. "అయ్యో, నన్నొగ్గి ఎళ్తావా, సిట్టీ!" లేచి నిలుచుంది. "నా సిట్టి బతకాలి." గుడిసె తప్పు వంక చూసింది. 'నా కొడుకును రచ్చించు' అన్న పిలుపు దీనంగా దూరం నుంచి వస్తు న్నట్టు ఏదో భ్రమ. అంతలోనే 'నీ, బంగారూ! నువ్విట్టా దిగజారిపో ఉండావ్. కుట్రల్లోనే నిబ్బరంగా ఉండాలి' అని మనసు హెచ్చరిస్తూంది.

పిల్లవాని మూలుగు ఆగిపోయింది. అపస్మారక స్థితిలో పడ్డాడు. బంగా రమ్మకు కాలు నిలవడం లేదు. "ఈరేశం దొర ఒక్కడే నయం సేత్తాడు. ఆడు సెయ్యేత్తే ఇది ఛణంలో తగ్గిపోద్ది." మూకాలు మాటలు గాలిలో వినిపి స్తున్నాయి.

వీథికేసి అడుగేసింది బంగారమ్మ. వేసిన అడు గలాగే నిలిచిపోయింది. కాళ్ళ కేదో అడ్డుపడినట్టయింది. నాగుమయ్య సరాసరి సాగిపోతున్నాడు. అడుగు వెనక్కి తీసుకొంది. "నాకు సత్తువ ఇయ్యి, సాగదేవరా!" భక్తిగా విన్నవించుకొంది. 'ఈరేశంతో ఎన్నోసార్లు నెగ్గాను. నా పాణానికి పాణం పోగొట్టుకొన్నా లొంగ లేదు. అయ్యనీ, ఆమ్మనీ బలిపెట్టి




గుండె రాయి సేసుకున్నా. కాని ... కాని... ఇప్పుడేం సేసేది సెప్పు, దొరా!'

బంగారమ్మ మనసు తెర మీద ఆలోచనలు బొమ్మల్లా ఆడుతున్నాయి.

• • •

"లగ్గం దగ్గిరి కొచ్చినాది, బంగారమ్మా! రేపటున్నా సంతకెళ్ళి సరుకెట్టుకు రావాలి" అన్నాడు ముసలయ్య కూతురుతో. అన్నాడే కాని, సంతకెళ్ళలేక పోయాడు. వేగుచుక్క పొడిచేవేళకి మెన్నుపూస మండింది. నిలవలేక పడిపోయాడు. నడుం పట్టు తప్పింది. పెద్ద బండ నడ్డి మీద పడ్డ గొడ్డులా విలవిలా తన్నుకున్నాడు. క్షణాల మీద ఎత్తుబడి పోయాడు.

"ఈరేశం దొరొక్కడే నయం సేత్తాడు. దొర కుప్పికట్టు ఓ సుట్టు సాదేశాడంటే వాతం గీతం పోయి నీ అయ్య లేసి తిరుగుతాడు." పొరుగింటి పెద్దయ్య సలహా ఇచ్చాడు.

పెళ్ళికి తెచ్చిన వెండి కడియాలు చేతబట్టుకొని పరుగెత్తింది బంగారమ్మ, దొర మేడవైపు.

కొత్తగా రేకులు విచ్చుకున్న ఓ పువ్వు వీరేశం గుండెల మీద ఎక్కి కూర్చుని ఉంది అప్పుడే. ఆ పువ్వుకు వయసు పరిగ్గా పదారేళ్ళు. దాని బింకం, పొంకం, తావీ, తళుకూ అతని గుండెలోకి చొచ్చుకు పోయి నెత్తురు పొంగించాయి. ఆ పువ్వు దగ్గరున్నట్టే దూరమైంది. అంతెత్తు కొమ్మన విరిసి అందం కూడా ఊరిస్తోంది. అందుకోవాలని చెయ్యేస్తే మిన్నాగు బుసలు కొట్టుతూంది. అందుకే అదంటే అంత పట్టుదల తనకి.

ఆ పువ్వే ఎదురుగా వచ్చి నిలుచున్నప్పుడు వీరేశం దొర దొరలాగే కిలకిలా నవ్వాడు. పట్టెమంచం మీంచి లేవకుండానే ఓ పక్కకి జరిగి విలాసంగా చూశాడు.

"దొరా! అయ్య ఎత్తుబడిపోనాడు. మళ్ళొచ్చి సిటకా మందు ఏత్తేకాని లెగవడంట. రా దొరా, నీ పున్నెముంటాది." ఆత్రంగా అడిగింది బంగారమ్మ.

"పిల్లా, వత్తాను. రానంటానా? నీ అయ్యని సిటికలో లేవదీసి కూసో పెట్టాను."

బంగారు పొంగిపోయింది. కాని, దొర కదల్లేదు.

"ఆలీసం సేశావంటే నీ అయ్యని సంపుకుంటావ్!" దొర మాటల్లో చెప్పాడు. కన్నుగీటులో కదిలించాడు అసలు విషయం.

కళ్ళనీళ్ళతో కళవళపడింది ఆ పడుచు పిల్ల. "అదేటి, దొరా! అవతల పాణం మీది కొచ్చుంటే ఇట్టా మాట్టాడ్డం న్యాయమా? నే నెంతదాన్ని? నీ కూతురనుకో. పెళ్ళి కావాల్సిందాన్ని. అట్టా అనొచ్చా. రా దొరా, అయ్యని బతికించు. ఇదో ఈ కడియాలు పెళ్ళికి తెచ్చాడయ్య. ఇవి తీసుకో." బతిమిలాడిం దామె.

"ఎండిసుట్లా! ఛా! బంగారుకు ఎండిసుట్లా. ఛా! నాను సేయిత్తా నీకు నాను. పెళ్ళంటావ్ దగ్గరుండి సేయిత్తా. సూడు సుక్కా! ఈ గూడెం గూడెం నా ఎడ మీద నిలిసిందే. ఎవొళ్ళు పెళ్ళి సేసుకోకుండా సెద్దారు? నా సెయ్యి పట్టిన ఆడదల్లా పల్లకీ ఎక్కిందే."

"ఛీ, థూ! పాడుకూతలు మానేసెయ్." గిరుక్కున వెనుదిరిగిం దామె, అయ్యగతికి చింతపడుతూ.

వీరేశం టక్కున లేచి అంగలో ఆమె దగ్గర చేరి చెయ్యి పట్టుకున్నాడు. ఆ భల్లూకపు పట్టు వదిలించుకోవాలని విందులేసింది బంగారమ్మ. ఆ పట్టు సడలేది కాదు. మంచం మీదికి విసిరేశా డామెని.

బంగారమ్మ పెద్దగా కేకేసింది. పైన పడుతున్న వీరేశం బుజం కసుక్కున కొరికింది. "అమ్మో! దయ్యం ..." అంటూ పళ్ళు కొరికా డతను. పలుబలంతో పైన పడుతున్న అతని వీపు మీద మణుగు దెబ్బ పడింది. వెనకనే సిరివయ్య యముడులా నిలుచుని ఉన్నాడు.

బంగారమ్మ మావని వాటేసుకొని ఏడ్చింది. ఆమెను ఇంటికి నడిపించుకొని వెళ్ళాడు సిరివయ్య.

వీరేశం పై పెదవి చిట్లింది పండ్లరాపిడికి. "సిరివీ! నీ గతి సూత్తార్రా. బంగారూ! తప్పించుకొని ఎక్కడికి పోతావే. అంతు సూత్తా!" పగతో మండిపోయాడు.

• • •

"అయ్య సచ్చినా నేను లెక్కెట్టలేదు. కాని..." నిలవలేక వాకిట్లోకి వెళ్ళింది బంగారమ్మ. నూకాలు ఇంకా తిరిగి రాలేదు.

'ఈరేశం దొర ఊళ్ళో లేడేమో?' బెంకు కలిగిం దామెకి. పిల్లా డింకో అరగడియ నిలిచేలా లేడు. 'అయ్యని పోగొట్టుకున్నా. ఆణ్ణీ సంపుకున్నా. ఇక ఈణ్ణీ కాజేసుకుంటాను... ఇక నాకు మిగిలిందేటి? దేనికోసం నేను బతకాలి? నా నీతి నాకు మిగిల్చిం దేమిటి?'

ఏడాది కిందట సిరివయ్యకు గుర్రపువాతం వచ్చి పొద్దు మారేలోగా వెళ్ళమార్చి పోయింది. వాడు చస్తుంటే వాడి మీద పడి కొట్టుకుంటూ చూస్తూ ఉండిపోయింది తను. వీరేశం దొర గుర్రపు వాతం తగ్గించడంలో మొనగాడని తెలిసీ తను అతన్నడగలేక పోయింది. నూకాలు ఎంత అడిగినా వాడు రాలేదు. ఆమె అతని కివ్వ గలిగింది కొత్తగా ఏమీ లేదు! బంగారమ్మను ఎలాగూ ఇవ్వలేదు తను.

'సిరివి పోవడం నా వల్లనే. మొగుణ్ణి సంపుకున్న పితి నాది. కన్నోణ్ణి సంపుకున్న పితి నాది. కొడుకును సంపుకున్న పితి నాది.' గుండె పిక్కుంది బంగారమ్మ.

నూకాలు తిరిగి వచ్చింది, పాలిపోయిన మొహంతో. "ఆడు ఘుం మెక్కి కూకుండాడు. రావంటే రానంటాడు. 'నీకేం పట్టె అడుగుతావ్. దాని కొడుకు సంగతి దాన్నే సూసుకోమనవే' అని ఉరుముతున్నాడు. ఏం సేద్దాం, బంగారూ?" అందామె నీరసంగా.

'ఏం సేద్దాం ... ఏం సేద్దాం ... ఏం సేద్దాం ...' బంగారమ్మ మనసులో ప్రతిధ్వనులు. 'నా కడుపును నేను కాసుకోలేని పిరివి. ఈరేశం ఒక్కడే నా బిడ్డని రచ్చించగలిగేది. వా డూరికే మేలు సెయ్యడు. బదు లివ్వందే ఎవరూ, ఏమీ సెయ్యరు! కాని, ఈరేశం కోరేది...'

చూరుమీంచి జారిన వానబొట్లతో ఒళ్ళు చల్లబడింది. మనసు ఉడుకుతూంది.

తన చుట్టూ సుడిగుండం తీవ్రమయింది. ఇక తను తప్పుకొనే వీలు లేదు. నాలుగు పక్కలా నీళ్ళు నిప్పులు రువ్వుతూ, చక్రాల్లా తిరుగుతూ తనని లోనికి లాక్కుంటున్నవి. ముందు కొడుకూ, వెనకనే తనూ మునుగుతున్నారు. తమ ఇద్దరి పాడెలు సాగుతున్నాయి. చితుకులు మండుతున్నాయి.

నూకాలు చెయ్యి గట్టిగా పట్టుకుంది బంగారమ్మ వణికిపోతూ. "ఇంకవోరూ నా బిడ్డని రక్షించలేరా?" అంది మాటలు వెకలిస్తూ.

"ను వ్వడిగితే ఈరేశమే బతికిత్తాడు. అంతేనే."

నగ్నంగా ఉన్న ఒంటిమీద కొరడా కావతో కొట్టినట్లయింది. వీరేశం

(క్రిందటి సంచిక తరువాయి)

సాయంత్రం ఆరు గంటల వేళ. ప్రకృతి కన్య సంజకెంజాయకాంతులలో రాగరంజితమై ఆహ్లాదకరంగా ఉన్నది. అప్పుడే దీపం వెలిగించిన మంగ ఒడినిండా మల్లెలు పోసుకుని మాల గుచ్చుతున్నది.

ఇంతలో వాకిట్లో చప్పుడు చప్పుడైంది.

"పూర్ణా, ఎవరో వచ్చినట్లున్నారు. చూడు" అని పంపింది మంగ.

వాకిట్లో పొడిశెళ్ళ యువకుణ్ణి చూసి ఆశ్చర్యపోతూ, "ఎవరు కావాలండీ?" అని అడిగింది.

"మంగగారి ఇల్లు ఇదేనా?"

"ఆఁ అవును. లోపలికి రండి" అంటూ ఆహ్వానించింది.

విప్పారిన కన్నులతో ఆ ఇంటి నలువైపులా చూశాడు సురేష్.

ఏ నాడో తాతలనాడు కట్టిన ఇల్లు. మరమ్మత్తులు చేయించి ఎన్నాళ్ళయిందో కానీ గోడల సున్నం పెళ్ళలు రాలిపోయి ఇంతంత గోతులు పడ్డాయి.

ఇల్లు పెద్దదే. గదులుకూడా విశాలంగానే ఉన్నట్లున్నాయి. ఒక వైపు ఇల్లు అద్దె కిచ్చారు కాబోలు, పెంకులో సగం వరకు తడికె పెట్టి ఉన్నది.

హాల్లో అడుగు పెట్టగానే ఎదురుగా కనిపిస్తున్న పెద్ద రవివర్మ వేసిన లక్ష్మీదేవి పటం. దాని పక్కగా సరస్వతి పటం. ఇంకా ఇలాంటివే మరికొన్ని చిత్రపటాలు.

ఒకవైపు గోడకు తగిలించిన పెద్ద అద్దం.

సురేష్ విస్మయంతో చూస్తున్నాడు నలువైపులా. ఆ ఇంట్లోని ప్రతి వస్తువూ ఒకనాడు వాళ్ళు బాగా బ్రతికిన వాళ్ళని చాటి చెపుతున్నాయి. ఆ గదిలో వాల్చిన మంచం మీద కూర్చుని మల్లెల మాల కడుతున్న మంగను చూడగానే మళ్ళీ ఎదుట ఉన్న రవివర్మ వేసిన లక్ష్మీదేవిపటం వైపు చూపు మళ్ళింది. తలంటిపోసుకున్న జుట్టు. పదేపదే వచ్చి నుదుట పడుతున్న ముంగురుల్ని పైకి తోసి, ఒడిలో ఉన్న మల్లెల్ని మంచం మీద పోస్తూ, "మీరా! రండి, రండి!" అన్నది మంగ లేచి నిలబడుతూ.

"ఏమిటలా వచ్చారు, సురేష్‌గారూ?" ఎప్పటిదో పాత చెక్క కుర్చీ చూపిస్తూ ప్రశ్నించింది మంగ, స్మిత వదనంతో.

మల్లెపూవు లాంటి తెల్లటి పైజామా, లాల్చీలో ఉన్న ఆ అందమైన యువకుడి వైపు వింతగా చూసి లోపలికి వెళ్ళిపోయారు మంగ చెల్లెళ్ళూ, తమ్ముళ్ళూ.

"ఏం లేదు. మీ రీ మధ్య మా షాపు వైపే రావటం లేదుగా? అందుకని" అన్నాడు సురేష్.

"ఏం చెయ్యను! పెర్సనల్ యూజ్‌కి పౌండర్లు కావలసి వచ్చినప్పుడు మాత్రమే మా షాపుకి రమ్మన్నారుగా నన్ను?"

సురేష్ చిరు దరహాసంతో, "మీ రీ మధ్య చాలా మారిపోయారు, మంగా. ఇదివరలో ఈ అమ్మాయికి

## జరిగిన కథ

కాంతిమతి [illegible] ప్రకాశరావుతో [illegible] కాంతిమతిని ఉద్యోగాలు చేసే అనాథ బాలల [illegible] పెట్టారు. మనశ్శాంతికోసం రమణాశ్రమం చేరుకోవాలని నిర్ణయించుకున్నది కాంతిమతి. మంగ పని చేస్తున్న షాపు యజమాని కొడుకు ఆమెను మోసం చేశాడు [illegible] తన్నుకుంతో ఆమె రమణాశ్రమ యాత్ర వాయిదా పడ్డది. మానవసేవ చేయడమే తన కర్తవ్యంగా భావించింది. ఉద్యోగాలు చేసుకునే అనాథ పిల్లల సంరక్షణ కొరకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అందుకు డాక్టరుగారి సహాయం, మంగ సహకారం లభించాయి. పిల్లల విషయంలో మంగకు సురేష్ తోడైనాడు. మంగకు సాయంగా చేరాక సురేష్ పూర్తిగా మారిపోయాడు. షాపు బాధ్యత ప్రకాశరావు పూర్తిగా సురేష్‌కు అప్పగించాడు. సురేష్‌కు మంగతో ఆత్మీయత ఎక్కువైంది. మద్రాసులో ఒక హోమ్ ప్రారంభించడానికై కాంతిమతి వెళ్ళింది. ఇక్కడ ప్రకాశరావు జబ్బుపడ్డ వార్త వినగానే కాంతిమతికి హార్ట్ అటాక్ వచ్చింది. ప్రకాశరావుకు ఆస్పత్రి నిర్వహణ ఒక సమస్య అయింది. ఇది మేట్రన్‌కు ఇష్టం లేక మంగను ఉద్యోగం నుండి తొలగించి పెళ్ళి చేద్దామనుకుంటుండగా, సురేష్ జోక్యంతో ఆ సంబంధం చెడిపోయింది. సురేష్‌కు మంగను చేసుకోవాలని ఉంది. ఆ రహస్యం తెలియక కాంతిమతి అతన్ని శోధించుకున్నది.

అసలు నవ్వడం తెలుసునా అనుకునే వాణ్ణి. ఇప్పుడు . . . ఎంతో బాధ పడుతుంటా రనుకున్న వేళప్పుడుకూడా నవ్వుతూ కనిపిస్తున్నారు!" అన్నాడు.

"అవును. అప్పుడు మీరే అన్నారుగా తమ బాధల్ని గుండెల్లో దాచుకుని చిరునవ్వు చిందించే వాళ్ళు గొప్ప వాళ్ళని! ఈమధ్య కొంచెం గొప్పదాన్ని అవుదామని ఆశ పుట్టింది. అందుకని. . ."

"కానీ, ఆ రోజు గొప్పవాళ్ళకు మీరు వేరే నిర్వచనం ఇచ్చినట్లున్నారు" అని, "అన్నట్లు, ఈమధ్య ఆంటీ ఏదో మాచ్ సెటిల్ చేస్తే తప్పిపోయిందటగా?" అని బరువుగా అడిగాడు.

"ఆఁ అవును."

"దానికి మీరు బాధ పడటం లేదా?"

మంగ మెల్లిగా నిట్టూర్చింది.

"బాధ దేనికి, సురేష్‌గారూ! మా వాళ్ళంతా చాలా బాధ పడుతున్నారు గానీ, నే నా విధంగా సంతోషిస్తున్నాను. అసలు ముందుగా ఇదంతా చెప్పి అతడు ఒప్పుకుంటేనే చెయ్యమన్నా న్నేను. మా వాళ్ళు వినలేదు. ఎలాగైతేనేం? ముందుగా తెలిసి వచ్చాడు, సరిపోయింది. బ్రతికి పోయాను. తీరా పెళ్ళి అయ్యాక తెలుసుకుని వద్దు పొమ్మంటే ఏమయ్యేది?"

సురేష్ ఒక్క నిమిషం ఆగి అన్నాడు:

"మంగా, మీతో మాట్లాడాలని వచ్చాను. ఒక్క క్షణం అలా రాగలరా?"

"నాతోనా!" ఆశ్చర్యంగా చూసింది మంగ.

"అవును." తల వంచుకుని గోళ్ళు కొరుకుతూ అన్నాడు.

"అంత ముఖ్యమైన విషయమా?"

తల ఊపాడు.

"సరే, ఉండండి. మా అమ్మగారితో చెప్పి వస్తాను" అని లోపలికి వెళ్ళి, "అమ్మా, చిన్నగారు రమ్మన్నారట. ఇప్పుడే వస్తాను అయిదు నిమిషాల్లో" అని చెప్పింది.

"రండి, వెళదాము."

"ఏదేం, అమ్మగారికి అలా చెప్పారు?" బయటికి వచ్చాక అడిగాడు.

"ఈ మధ్య అమ్మ ఎక్కడికీ వెళ్ళనివ్వటం లేదు. అందుకని అలా చెప్పవలసి వచ్చింది. ఇంతకూ ఎక్కడికి వెళ్ళాలి?"

"మా ఆంటీ వాళ్ళ ఇంటికే వెళదాం, రండి."

ఇద్దరూ అక్కడికి వెళ్ళేసరికి కిశోర్, మంజులావాళ్ళూ వర్కింగ్‌హోమ్ నుండి రాలేదు. కాంతిమతికూడా హోమ్ నుండి ఇంకా రాలేదు.

పనిమనిషి "అమ్మగారు పది నిమిషాల్లో వస్తారు. కూర్చోండి" అని చెప్పి వెళ్ళిపోయింది తన పని మీద.

సురేష్ కాస్సేపు తల వంచుకుని ఏదో ఆలోచిస్తుండి పోయాడు. తరవాత అన్నాడు:

"మంగా, నే నొకటి చెబుతాను. మీ కభ్యంతరం లేకపోతే సరేసరి— లేకపోతే మీరు నన్ను అపార్థం చేసుకోవద్దు. అసలీ విషయం నేను ప్రస్తావించినట్లుకూడా మీరు గుర్తు పెట్టుకోవద్దు."

మంగ ఆశ్చర్యంతో చూస్తోంది ఏమిటీ ఉపోద్ఘాతం అన్నట్లు.

కాస్సేపాగి నెమ్మదిగా లేచి కిటికీ దగ్గరకు వెళ్ళి అటునుండి ఎటో చూస్తూ అన్నాడు:

"మంగా, మీ కభ్యంతరం లేకపోతే నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను."

"పెళ్ళా! !. . ." నమ్మలేనట్లుగా చూసింది.

"అవును. ఇది మిమ్మల్ని అవమానించాలని కాదు, అంతకంటే తమాషాకూ కాదు. నిజంగా అడుగుతున్నాను."